సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
శుక్రవారం 14 మార్చి 2025 , పేజీలు 03
అదిలాబాద్ - మంచిర్యాల
ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్


# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంట శాల, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున "విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :**
వివిధ రకాల పనుల నిమిత్తం సమీకృత కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ భవనంలో ఏర్పాటుచేసిన ఫ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు శుద్ధమైన చల్లని త్రాగునీటిని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్ ను ఆదేశించారు. త్రాగునీటి కొరకు ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, తక్షణమే త్రాగునీటి ఏర్పాటు చేయాలని తెలిపారు.



### అంగన్వాడి కేంద్రాలలో

# మౌలిక వసతుల కల్పనకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని అంగనవాడి కేంద్రాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం కౌటగూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా అంగనవాడి



కేంద్రాలలో భవనాల మరమ్మత్తు పనులు, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి.చేయాలని తెలిపారు. పనులలో నాణ్యత పాటించాలని, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో నమోదయి ఉన్న గర్భిణి స్త్రీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన మంచినీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని, వేసవికాలం దృష్ట్యా పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారని తెలిపారు. అంగన్వాడి భవన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజార్లు లో నిరంతరం తనిఖీలు చేపట్టాలని, అంగన్వాడి కేంద్రాలలో సరుకులను చెడిపోకుండా రక్షించుకోవాలని, కాలం చెల్లిన పదార్థాలను ఉపయోగించకూడదని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పోషణ్ అభియాన్ సమన్వయకర్త గోపాలకృష్ణ, సూపర్వైజర్లు లైలా, పెంటు బాయి, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీల సమన్వయంతో

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి




## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో "ఓటర్ల జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

# దివ్యాంగులు తప్పనిసరిగా యు.డి.ఐ.డి. పొందాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో





# గంజాయి పట్టివేత



**మావల,సూర్య మేజర్ న్యూస్:**
వాహనాల తనకి చేసే సమయంలో కటరే వెంకట్ యొక్క యాక్టివా స్కూటీలో 176 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు అదిలాబాద్ రూరల్ సీఐ ఫనిధర్ గురువారం తెలిపారు. నిందితుడిని రిమాండ్కు తరలించడం జరిగిందని, ఎవరైనా గంజాయి తరలించడం గానీ, అమ్మడం కానీ చేయడం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని సిఐ.తెలిపారు





# రాజకీయ పార్టీల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఈ నెల 19వ తేదీ లోగా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు తమ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటరు జాబితా రూపకల్పన, ఎన్నికల నిర్వహణ అంశాలపై సమావేశాలు నిర్వహించాలని తెలిస్తారు. సమావేశం తీరు తెలిసేలా వీడియో, ఫోటోలు కవరేజ్ నేయాలని, రిజిస్టర్లు నిర్వహించాలని, మినిట్స్ ఆఫ్ మీటింగ్ సి.ఈ.ఓ' రాష్ట్ర వెబ్సైట్లో నమోదు చేయాలని తెలిపారు. పార్టీల ప్రతినిధులకు ఓటరు జాబితా వంబంధిత దరఖాస్తు ఫారాలు 6, 7, 8 లపై వివరించాలని, నూతన ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై వచ్చే దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిష్కరించడంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ నెల 21వ తేదీలోగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, మినిట్స్ అఫ్ మీటింగ్ పూర్తి వివరాలు ఫోటోలు, వీడియోలతో ఎన్నికల సంఘం వెబ్సైట్లో నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో 1 వేయి 470 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, 2, 3 రోజులలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజన్న మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారి కె.వై.ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మ్మార్పీఎస్ రెండవ రోజు నిరసన దీక్ష

### - మాదిగలను నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్ మార్చ్ 13,సూర్య మేజర్ న్యూస్**

రెండవ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని వినూత్న




రీతిలో మోకాళ్ళపై కూర్చొని నిరసనలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేయకుండానే అన్ని ఉద్యోగాల ఫలితాలను వెల్లడిస్తూ మాలల రాజకీయ పలుకుబడికి భయపడి సీఎం సీటు పోతుందని పిరికి అసమర్థత సీఎం రేవంత్ రెడ్డి. మాదిగ జాతికి తీరని అన్యాయం చేస్తూ మోసం చేశారు. ఒకవైపు ప్రజాపాలన అంటూ మరోవైపు మాదిగలకు శాపంగా పాలన కొనసాగిస్తున్నారు. ఉద్యోగాలన్నీ మాలలకు ఉత్త వర్గీకరణ మాదిగలకు చేయడమంటే ముమ్మాటికి నమ్మకద్రోవమే, ఈ మోసాన్ని దగా ,కుట్రను మాదిగ జాతి ఏనాడైనా ప్రతికారం తీర్చుకోని ఏ మాదిగలతో అయితే నేను ఈ స్థాయికి ఎదిగిన అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డిని రాజకీయంగా రాబోవు రోజుల్లో పాతాళంలోకి తొక్కడమే లక్ష్యంగా యావత్ మాదిగ జాతి సిద్ధము కాబోతుందని హెచ్చరిస్తున్నాము. ఇకనైనా పద్ధతి మార్చుకొని సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం త్వరగా ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ,ఉద్యోగాలలో దమాషా ప్రకారం మాదిగల వాటను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో ఈ నిరసన దీక్షలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి, కాంగ్రెస్ అంతం మాదిగల పంతం అనే నినాదంతో ముందుకు పోతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామ. ఈ నిరసన దీక్షలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆరెపల్లి గణేష్ మాదిగ, టౌన్ నాయకులు పెద్దింటి సూర్యప్రసాద్ మాదిగ, కుంటాల చరణ్ దాస్ మాదిగ, రోడ్డ గంగన్న మాదిగ, మురళీ మాదిగ, మరియు మాదిగ మహిళలు పాల్గొన్నారు.

## మనసు ప్రశాంతత కోసం ఆధ్యాత్మికత

**తిర్యాణి మార్చ్13 సూర్య మేజర్ న్యూస్:** ఇప్పుడున్న మానవళి ఉరుకు,ల పరుగుల జీవితంలో మనసు ప్రశాంతత కోసం ఆధ్యాత్మికత అవసరం అని తిర్యానీ ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు.తిర్యానీ కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న,పాట్నాలను గురువారం ఎస్ఐ శ్రీకాంత్, సందర్శించి మొక్కలు చెల్లించుకున్నారు. పట్నాలు జరిగిన తీరును కాపు సంఘ పెద్దలను అడిగి తెలుసుకున్నారు ఆయనకు ఒగ్గు పూజారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మరమత్తుకి నోచుకోనీ కోకస్ మన్నూర్ రోడ్డు

**ఇచ్చోడ, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామం నుండి ఇచ్చోడ మండలనికి అనుకుని ఉన్న ప్రధాన రహదారి రోజు రోజుకి మరి అధ్వనంగా మారుతుంది. రహదారి మూల మలుపుల వద్ద రోడ్డు



గుంతల మాయంగా మారడంతో రోడ్డు పై ప్రయాణించే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం వాటిల్లుతుందో అని ప్రయాణికులు వాపోతున్నారు. అంతే కాకుండా కొందరు రైతులు తమ స్వార్థం కోసం రోడ్డుని త్రవ్వి పైప్ లైన్ వేసి యధావిధిగా గుంతలకు మరమ్మతులు చేయకుండా వదిలేయడం తో రోడ్డు పూర్తి గా ధ్వంసం అవుతుంది.ఇంత జరిగిన కూడా పట్టింపు లేకుండా వ్యవహారిస్తున్న సంబంధిత అధికారులు.ఇకనైనా పంచాయతీరాజ్ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు మారమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు, వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కరాటే మాస్టర్ కు అండగా జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్

**మందమర్రి, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సీనియర్ కరాటే మాస్టర్ కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచి రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమాద బాధితునికి 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కోశాధికారి కనగర్తి రమేష్లు మాట్లాడుతూ జిల్లాలోని శ్రీరాంపూర్కు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ భూమయ్య గత నెల రోజుల క్రితం జరిగిన రోడ్ ప్రమాదంలో నడుము భాగంలో బలమైన దెబ్బ తగలటంతో ఆపరేషన్ చేయాలని అందుకు రూ.2 లక్షలు అవుతాయని వైద్యులు తెలిపారని ఆన్నారు. కరాటే ని జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న బాదితుని ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉండగా విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తమ తోటి మాస్టర్ కోసం 25 వేల రూపాయలు విరాళాలుగా సేకరించి బాదితునికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, సీనియర్ మాస్టర్లు హరికృష్ణ, నరేష్, ప్రసాద్, రమేష్ రాజా, రవి, రాజేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డయాలసిస్‌లో కిడ్నీ దినోత్సవం

**బెల్లంపల్లి, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి వైద్య విధాన పరిషత్ జిల్లాకో-ఆర్డినేటర్ డాక్టర్ ఆడేపు కోటేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి కిడ్నీలని ఇవి చెడిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కిడ్నీ వ్యాధి బారిన పడ్డ వారు డయాలసిస్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమారి ఆర్ఎంఓ మూర్తి, నర్సింగ్




సూపరింటెండెంట్ జోస్పిన్, డయాలసిస్ సెంటర్ ఇంచార్జీ బుర్రి సాయి కుమార్, సిబ్బంది రాజేష్, భవాని, రాఘవేంద్ర, శ్రీనివాస్, రోహిత్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**జన్నారం, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :**

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను గురువారం జన్నారం మండల కేంద్రంలో గల బస్టాండ్ సమీపంలో మండల కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. స్పీకర్ చేసిన అనుచిత వ్యాక్యలను వెనక్కి తీసుకొని జగదీశ్వర్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల జగదీశ్వర్ రెడ్డి నీ బర్తరఫ్ చేసే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం



లక్ష్మీనారాయణ, జిల్లా మండల నాయకులు మిక్కిలినేని రాజశేఖర్, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, ముత్యం సతీష్, మామిడిపల్లి ఇందయ్య, దాముఖ కరుణాకర్, బీనవేని గంగన్న యాదవ్, ప్రవీణ్, హజార్, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## దస్తూరాబాద్ మండలంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి యొక్క దిష్టిబొమ్మ దగ్ధం

**దస్తురాబాద్,సూర్య మేజర్ న్యూస్**

దస్తురాబాద్ మండలంలో లిగౌరవ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్లి ఆదేశాల మేరకు నిండు అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దస్తురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. దళిత స్పీకర్‌రైనటువంటి గడ్డం ప్రసాద్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు గానూ క్షమాపణలు కోరి, వారి వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలి లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జగదీశ్వర్ రెడ్డిని,,ఎమ్మెల్యేగా బర్తరపు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతామని తెలియజేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో దస్తూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం మల్లేశలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుండ నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, నయువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి.

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్

**నిర్మల్ మార్చి 13, సూర్య మేజర్ న్యూస్**

ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తాం

### - ఖానాపూర్ నూతన చైర్మన్, డైరెక్టర్ లు

**కడెం,మార్చి13, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడిగెల భూషణంకి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడంపై కడెం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కడెం హరిత రిసార్ట్ లో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ పార్టీ కోసం అహీర్ణశలు కృషి చేసిన పడిగెల భూషణంకి పదవి ఇవ్వడంపై కాంగ్రెస్ శ్రేణులు అంతా కూడా హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.కడెం మండలంకి పదవి రావడం పై ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్కి మరియు రాష్ట్ర నాయకత్వం కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణం, డైరెక్టర్ లు ఊరే జలజ, దండుగుల యాదగిరి, లక్కవత్తుల నారాయణ లకి స్విట్లు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి ఈ పదవి ఇవ్వడం పై ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ కి, కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటామని అన్నారు. ఈ పదవి మాకు మరింత బాధ్యత ని పెంచిందని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గారి నాయకత్వం లో పార్టీ ని మరింత బలోపేతం కి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు తరి శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్ , జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మల్లేష్ యాదవ్ , నాయకులు ముస్కు రాజు,దుర్గం రాజేష్, చంద్ర శేఖర్, దేవందర్ గౌడ్, షేక్ రఫిక్ , బబ్లు , గోస్కుల మల్లేష్ , తరి గంగాధర్ , గాండ్ల శేఖర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు హాని కలిగించకుండా హెూలీ వేడుకలు జరుపుకోవాలి..ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**మందమర్రి, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్.**

ఇతరులకు హాని కలిగించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ వేడుకలను జరుపుకోవాలని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ కోరారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగను శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు మాత్రమే పండగ చేసుకోవాలని, సురక్షితమైన రంగులను ఉపయోగించాలని హానికరమైన రసాయనాలను రంగులను వాడకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. హెూలీ పేరుతో రోడ్డు మీద వెళ్లే సంబంధంలేని వారిపై, ఇష్టపడని వ్యక్తులపై, వాహనాలపై రంగులు చల్లితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్లపై గుంపులు గుంపులుగా ర్యాలీలు నిర్వహించ వద్దని, మద్యం సేవించి రోడ్లపై అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధ రంగులతో హెూలీ పండుగను జరుపుకోవాలని ఎస్సై సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జన్నారం, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి అవమాన పరిచిన దుండగులను గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సిటీమల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూరు లో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరచడం క్షమించరాని నేరమన్నారు. ఈ సందర్భంగా గురువారం జన్నారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, దుమల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, మేకల మాణిక్యం, కంప సుధీర్, అక్కవత్తుల దేవయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్, ఎల్లయ్య, జంగం రవి, జాడి వెంకట్ తదితరులున్నారు.

## కండల వీరునికి ఘన సన్మానం

**తిర్యాణి మార్చ్13 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని నాయకపూగూడ గ్రామానికి చెందిన గుండం లక్ష్మణ్ తిర్యానీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయునిగా వీధులు నిర్వహిస్తూ ఇటీవల తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు నాయకపూగూడ గ్రామానికి చెందిన యువత ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. గత కొన్ని సంవత్సరాలుగా బాడీ బిల్డింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పథకాలు సాధిస్తూ మండలం తో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తున్న గుండం లక్ష్మణ్ తమ గ్రామంలో జన్మించినందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. యువతకు లక్ష్మణ్ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు జై నేని చంద్రశేఖర్ (చిట్టి ),దురిశెట్టి సతీష్, చండి శేఖర్, పంది శ్రీనివాస్, గుండం శశి, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలనిలయం - సమన్వయ లోపం

**బోథ్, మార్చ్ 13 సూర్య మేజర్ న్యూస్**

సోనాల జిల్లా పరిషత్ పాఠశాలలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్బంగ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి నిధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సమయంలో సరైన డైనింగ్ హాల్ లేదని, డైనింగ్ హాల్ అసంపూర్తిగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డైనింగ్ హాల్ నిర్మించిన గుత్తేదారు మధ్యలోనే వదిలేసి వెళ్లడం, భోజనం చేసే సమయంలో కనీసం కింద కూర్చొని తినే పరిస్థితి లేదని పలువురు వాపోయారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఖాతాదారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

**వాంకిడి మార్చి 13సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఖాతాదారుల దాహార్తి తీర్చేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. గురువారం బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రోజురోజుకూ ఎండలు తీవ్రతరమవుతున్నాయి. బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాం” అని తెలిపారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, సీఎస్పి ప్రతినిధులు దుర్గం రాకేష్, రామగిరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలు ముందస్తు హెూలీ వేడుకలు

**జన్నారం, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం కలమడుగు శ్రీ వివేకానంద పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలను విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల రంగులను పూసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల హెచ్ఎం అమరగొండ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## 15 నుండి ఒంటిపూట బడులు

### - బజిల్లా విద్యాధికారి

నిర్మల్ మార్చి 13, సూర్య మేజర్ న్యూస్

అన్నీ పాఠశాలలకు ఉ.8.00గం. ల నుండి మ.12.30 గం.ల వరకు మ.12.30 మధ్యాహ్న భోజనం పదవ తరగతి పరీక్షా కేంద్రాలు గల పాఠశాలలకు: (పరీక్షల వరకు మాత్రమే) మ.1.00గం. ల నుండి సా.5.00 గం. ల వరకు.పని గంటలు ఉంటాయని జిల్లా విద్యాధికారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## దివ్యాంగులు తప్పనిసరిగా యు.డి.ఐ.డి. పొందాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని దివ్యాంగులు తప్పనిసరిగా యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి కిషన్, ఆర్.ఎం.ఓ. భీష్మలతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మీ-సేవ ఆపరేటర్లకు సదరం నుండి యు.డి.ఐ.డి. బదిలాయింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సదరం సర్టిఫికెట్కు బదులుగా యు.డి.ఐ.డి. పొందేందుకు అర్హులు పోర్టల్ www.swavlambanac-ard.gov.in, మీ-సేవ కేంద్రాల ద్వారా వారి వివరాలు నమోదు చేసి యు.డి.ఐ.డి. కార్డు పొందాలని, ఈ విషయంపై గ్రామాలు, మండలాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి-2025 నుండి 21 రకాల అంగవైకల్యాలకు సంబంధించి పత్రము పొందేందుకు యు.డి.ఐ.డి. పోర్టల్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన లబ్దిదారులకు యు.డి.ఐ.డి. కార్డు పోస్టు ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు అందించడం జరుగుతుందని, ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్న దివ్యాంగులు రాష్ట్రంలో ఫించన్లు, ఇతర ప్రయోజనాలను పొందే విధాలను వివరించారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకొని యునిక్ డిసెబిలిటి ఐ.డి. కార్డు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

### - తాడిశెట్టి మల్లేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

**బెల్లంపల్లి, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్:**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ రోజు దాతల కోరిక మేరకు 320వ సారి దాత కీర్తిశేషులు తాడిశెట్టి మల్లేష్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని, ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత తాడిశెట్టి సురేష్ మరియు కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండలానికి మంచినీళ్ల కరువు

**బోథ్, మార్చ్ 13,సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండలకేంద్రంలో దాదాపు రెండు వారాల నుండి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పాటంతో గురువారం గ్రామ ప్రజలు తాసిల్దార్ మల్లేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలబోరీ ప్రాజెక్టు లో గల నీటిని వృధా కాకుండా సోనాల వరకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.తమ కోరిక మేరకు నీటిని తరలించే నిర్ణయం తీసుకోవాల్సిందిగా అధికారులకు గ్రామ ప్రజలు మనవి చేశారు. అదేవిధంగా సోనాల, చింతలబోరీ ఫీడర్ కు సంబంధించి త్రీఫేస్ విద్యుత్ లైన్ పగలు, రాత్రి ఐదు రోజులు ఆపి ఉంచాల్సిందిగా తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, బండారి మురళీధర్ ,వసంత్ రావు సూర్య పాటిల్, నడిపి గంగారం, భీంరావు పాటిల్, శివయ్య, అమృత్ రావ్ పాటిల్, శ్రీధర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

## చెరుకు గూడెం లో ఘనంగా పోచమ్మ బోనాలు

**జన్నారం, మార్చి 13, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల చెరుకు గూడెంలో గురువారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. పోచమ్మ గుడి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాలతో మహిళలు డప్పుల చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పిండి పదార్థాలతో తయారు చేసిన నైవేద్యాలను సమర్పించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమను చల్లంగా చూడమ్మా అంటూ పోచమ్మని వేడుకున్నారు.